విత్తనాలపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-లోకేశ్వరం

రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్త లు తీసుకోవాలని ఏఈఓ కుంట మౌనిక అన్నారు. గురువారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో రైతులకు విత్తనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పని సరిగా రశీదు తీసుకొని పంట అయిపోయే వరకు భద్రపరచుకోవాలని అన్నారు. రశీదుపై విత్తన లాట్ నెంబర్, గడువు కాలం సరిచూసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు కొనుగోలు చేయవద్దని తెలిపారు. నకిలీ విత్తనాలు ఎవరైన అమ్మితే తమకు తెలియజేయాలన్నారు. రైతులకు పంటల సాగుపై పలు సలహాలు, సూచనలు అందజేశారు.



మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-నస్పూర్

మనస్థాపం చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కృష్ణ కాలనీలో చోటుచేసుకుంది. శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం..జంగంపల్లి మల్లేష్(30) ప్రయివేట్ ఉద్యోగి. మూడు సంవత్సరాల కిందట వివాహం జరిగింది. రెండు నెలలుగా భార్య రావడం లేదని మద్యంలో విష ద్రావణం కలుపుకొని తాగాడు. తండ్రి సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.



బీసీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి



నవతెలంగాణ-మంచిర్యాల

బీసీల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గురువారం జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన ఉత్తరాన్ని పోస్ట్ చేశారు. బీసీ ఫెడరేషన్‌లకు పాలక మండళ్లు ఏర్పాటు చేసి చట్టభద్రత కల్పించాలని, ఒక్కొక్క కార్పొరేషన్‌కు రూ.2వేల కోట్ల నిధులు విడుదల చేయాలని, లక్ష కోట్లతో బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని కోరారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు, నామినేటెడ్ పదవులలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించాలని, ప్రభుత్వ టెండర్‌లలో రిజర్వేషన్లు అమలు చేయాలని, జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలని, ఎంబిసి కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించి 2వేల కోట్ల నిధులు విడుదల చేయాలని లేఖలో పేర్కొన్నారు. కార్యక్రమంలో జాతీయ బిసి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, డా,రఘునందన్, తుల మధుసూదన్, కర్రె లచ్చన్న, శ్రీపతి రాములు, భీంసేన్, చంద్రగిరి చంద్రమౌళి, ఆరెందుల రాజేశం, మాడిశెట్టి వెంకటేష్, కీర్తి భిక్షపతి, నగునూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

మండల వ్యవసాయాధికారిగా బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-బేల



మండల నూతన ఇన్‌చార్జి వ్యవసాయ అధికారిగా సంధ్యారాణి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న వ్యవసాయ అధికారి విశ్వామిత్ర ఆమెకు పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ మండల పరిధిలోని రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక చొరవ చూపుతామని తెలిపారు. సిబ్బందితో సమావేశమై మాట్లాడుతూ సమన్వయంతో విధులు నిర్వర్తించి, రైతులకు సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటూ ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని పలు విత్తన దుకాణాలలో తనిఖీ చేపట్టారు.

సాహితీవేత్త గోపగానికి సత్కారం



నవతెలంగాణ-లక్షెట్టిపేట

తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు నిర్వహించిన కోడూరు శాంతమ్మ స్మారక రాష్ట్ర స్థాయి బాల సాహిత్య సమ్మేళనంలో పాల్గొన్న లక్షెట్టిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కవి, రచయిత తెలుగు భాషోపాధ్యాయుడు, ప్రముఖ సాహితీవేత్త గోపగాని రవీందర్‌ను ఘనంగా సత్కరించారు. గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళా మందిరంలో జరిగిన 'బడిలో తెలుగు భాష' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. తెలుగు సాహిత్యాన్ని పాఠ్యపుస్తకాల ద్వారా విద్యార్థులకు పరిచయం చేస్తున్న తీరు గురించి వివరించారు. బాల్య దశలోనే విద్యార్థులకు సుమారు 100 మంది తెలుగు ప్రాచీన ఆధునిక కవులు, రచయితల రచనలను పరిచయం చేస్తున్న విధానం, తెలుగు భాషపై విద్యార్థులకు ఆసక్తిని కలిగించే విధంగా ఈ రచనలు దోహదపడుతున్నాయని కొనియాడారు. విద్యార్థులు సాహితీ రంగంలో రాణించటానికి సృజనాత్మక సాహిత్య ప్రక్రియల్లోని వారి రచనలు ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా గోపగాని రవీందర్‌ను తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య చేతుల మీదుగా సత్కరించారు. పలువురు కవులు, రచయితలు, ఉపాధ్యాయులు ఆయనకు అభినందనలు తెలిపారు.

బాధితులకు పరామర్శ



నవతెలంగాణ-నిర్మల్

అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నిర్మల్ మండలం ముజ్గి గ్రామానికి చెందిన చిలారి గోవర్ధన్, సారంగాపూర్ మండలం నారాయణ్‌పల్లి గ్రామానికి చెందిన నల్ల ప్రశాంత్‌రెడ్డిని గురువారం జిల్లా కేంద్రంలోని తిరుమల నర్సింగ్ హోంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లూరి మల్లారెడ్డి, జడ్పీటీసీ ఫ్లోర్ లీడర్ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. వీరి వెంట నిర్మల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎంబరి గంగాధర్, సారంగాపూర్ మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సాకొపెల్లి సురేందర్ ఉన్నారు.

అదే రకంపై మక్కువ..!

- ఒకే కంపెనీ విత్తనాల కోసం రైతుల పట్టు
- అధిక ధరలకు బ్లాక్‌లో విక్రయిస్తున్నారని ఆరోపణ
- ఇతర రకాలపై అన్నదాతల్లో కనిపించని నమ్మకం
- అవగాహన కల్పించడంలోనూ అధికారుల వైఫల్యం

గతేడాది బాగా దిగుబడి వచ్చింది..ఈ ఏడాది సైతం అదే కంపెనీ రకం విత్తనాలు కావాలి. ఇతర రకాలు విత్తుతే మొలకెత్తుతాయో లేదో.. అందుకని అదే రకం విత్తనం వేస్తేనే బాగుంటుంది.. అవే కావాలి.. ఇదీ రైతుల నుంచి వినిపిస్తున్న మాటలు. కానీ మార్కెట్‌లో వారు కోరిన విత్తనాలు సరిపడా లేకపోవడం.. వాటితో పాటు ఇతర రకాల విత్తనాలు కూడా అంటగడుతుండటం..వాటిపై అన్నదాతలకు నమ్మకం లేకపోవడం వారిలో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యేందుకు కారణమవుతోంది. గత నాలుగు రోజులుగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న పరిణామాలతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. మాడ పగిలేలా ఎండలు దంచి కొడుతున్నా.. పట్టువీడకుండా గంటల తరబడి విత్తనాల కోసం వరుసలో నిలబడుతున్నారు. రెండు రోజుల క్రితం భారీగా రైతులు జిల్లా కేంద్రానికి తరలిరావడంతో పోలీసులు, రైతుల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా గురువారం సైతం రైతులు విత్తన దుకాణాల ముందు బారులు తీరడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.



ఆందోళన చేస్తున్న రైతులు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో విత్తనాల సమస్య తీరడం లేదు. గత నాలుగు రోజులుగా విత్తనాల కోసం రైతులు బారులు తీరుతున్న వ్యవహారం రాష్ట్రవ్యాప్త చర్చకు దారితీస్తోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య చిచ్చు రేపుతోంది. ఖరీఫ్ సీజన్ సమీపించడంతో విత్తనాల సమస్య సర్వత్రా చర్చనీయాంశంగా మారుతోంది. ఒకే కంపెనీకి సంబంధించిన విత్తనాలు కావాలని రైతులు పట్టుబట్టడం.. ఈ రకం విత్తనాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడం సమస్యగా మారుతోంది. జిల్లాకు సుమారు 2లక్షల ప్యాకెట్లు రాగా.. ఇప్పటికే చాలా వరకు అమ్ముడుపోయినట్లు తెలుస్తోంది. ఈ రకం కంపెనీ విత్తనాలు తక్కువగా ఉండటంతో అదే అదనుగా భావిస్తున్న విత్తన దుకాణాలు రైతులు మక్కువ చూపిస్తున్న రకం విత్తనాలు రెండు బ్యాగులతో పాటు ఇతర రకాలు మరో నాలుగింటిని అంటగడుతున్నట్లు తెలుస్తోంది. మరోపక్క రైతులు కోరిన విత్తనాలకు డిమాండ్ పెరగడంతో కొందరు డీలర్లు అధిక ధరలకు బ్లాక్‌లో విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. తొలినాళ్లలో మహారాష్ట్ర రైతులకు వీటిని అధిక ధరలకు విక్రయించడం కూడా విత్తన కొరతకు కారణమైందనే వాదనలు వినిపిస్తున్నాయి. మరోపక్క ఇతర కంపెనీలకు చెందిన పత్తి విత్తనాలు కూడా ఉన్నా.. రైతులకు వాటిపై నమ్మకం లేకపోవడం కూడా సమస్యగా మారుతోంది. ఎందుకంటే ఇటీవల జిల్లా కేంద్రంలో కొన్ని కంపెనీల పేరిట నకిలీ విత్తనాలు విక్రయించడం అవి అధికారులకు పట్టుబడటంతో రైతులు ఆందోళన చెందారు. ఏవి నకిలీవి..ఏవి నిజమైనవో తెలియని పరిస్థితిలో ఉన్న రైతులు వారు మక్కువ చూపించిన రకం విత్తనాలు మాత్రమే కావాలని పట్టుబట్టేందుకు కారణమవుతున్నట్లు తెలుస్తోంది.



రోడ్డుపై బైటాయించిన రైతులు

అవగాహన లోపం..అధికారుల వైఫల్యం..!

ఖరీఫ్ సీజన్ ముంచుకొస్తున్న తరుణంలో ముందే అధికారులు ఆయా మేలు రకం విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంటుంది. ప్రత్యేకంగా జిల్లావ్యాప్తంగా క్లస్టర్ల వారీగా ఏఈఓలు కూడా అందుబాటులో ఉన్నారు. విత్తన కొనుగోలు కంటే ముందుగానే అధికారులు క్లస్టర్ల వారీగా సమావేశాలు ఏర్పాటుచేసి రైతులకు ఆయా మేలు రకం విత్తనాలపై అవగాహన..చైతన్యం కల్పించి ఉంటే ఈ సమస్య రాకపోయేదనే వాదన వినిపిస్తోంది. ప్రస్తుతం మార్కెట్‌లో రైతుల కోరిన విత్తనాలతో పాటు వివిధ కంపెనీలకు చెందిన మేలు రకాల విత్తనాలు కూడా అందుబాటులో ఉన్నాయి. కానీ రైతులకు వాటిపై అవగాహన లేకపోవడం కారణంగా వాటి వైపు మొగ్గుచూపడం లేదని తెలుస్తోంది. అధికారులు పట్టించుకోకపోవడం..ఆయా కంపెనీల విత్తనాలపై రైతులకు నమ్మకం లేకపోవడం కారణంగా ఈ సమస్య ఉత్పన్నమైనట్లు తెలుస్తోంది. రైతులు ఆందోళన చేసే వరకు వ్యవసాయశాఖ అధికారులు ఏయే దుకాణాల్లో ఎన్ని విత్తన ప్యాకెట్లు ఉన్నాయో కూడా పేర్కొనలేదు. రైతులు విత్తనాల కోసం బారులు తీరడం.. తోపులాట వంటి సంఘటన జరగడంతో మేల్కొన్న అధికారులు ప్రాంతాలు, దుకాణాల వారీగా విత్తన ప్యాకెట్ల వివరాలను బహిర్గతం చేశారనే అభిప్రాయం ఉంది. తాజాగా జిల్లా ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టిసారించినట్లు తెలిసింది. రైతులు మక్కువ చూపిస్తున్న సంబంధిత విత్తన కంపెనీ అధికారులతో మాట్లాడి జిల్లాకు మరో 50వేల ప్యాకెట్లు అధనంగా పంపించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిసింది.

రైతుల కోరిన విత్తనాలు తెప్పించాలి : బండి దత్తాత్రి, రైతు సంఘం నాయకుడు

ప్రభుత్వం విత్తనాల సమస్యపై వెంటనే దృష్టిసారించాలి. జిల్లా రైతులు కోరిన విత్తనాలను సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలి. విత్తనాలను అధిక ధరలకు బ్లాక్‌లో విక్రయించకుండా అధికారులు దృష్టిసారించాలి. ప్రభుత్వం, ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విత్తన కొరత సమస్యను వెంటనే పరిష్కరించి రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులోకి తీసుకురావాలి.

విత్తనాలు, ఎరువులు కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్
- వ్యవసాయ శాఖాధికారులు, డీలర్లతో సమావేశం



నవతెలంగాణ-నిర్మల్

విత్తనాలు, ఎరువులు కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువుల పంపిణీపై ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆయన వ్యవసాయ శాఖ అధికారులు, డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మినా, ఎరువులు, విత్తనాల కొరత సృష్టించినా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దుకాణంలో డీలర్లు తప్పనిసరిగా స్టాక్ బోర్డు, అమ్మకాల వివరాలు విధిగా ప్రదర్శించాలన్నారు. స్టాక్ బోర్డ్‌లో సూచించిన వివరాలకు అనుగుణంగా దుకాణంలో స్టాకులను తనిఖీ చేయాలని సూచించారు. విత్తన డీలర్లు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరకు అమ్మరాదని, నకిలీ విత్తనాలు అమ్మే వారిపై నిఘా ఉంచాలని తెలిపారు. అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను పాటించని డీలర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారులు నిరంతరం ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీలు నిర్వహిస్తూ సక్రమంగా విత్తనాలు అందేలా చూడాలన్నారు. రైతులు పంట సాగుచేసే సమయంలో నేల స్వభావం, నీటి లభ్యత, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకొని పంటలను ఎంపిక చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు.

జిల్లాలో దాదాపు లక్షా55వేల ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగు చేయడానికి అవకాశం ఉందని, దీనికి 3.20లక్షల విత్తన సంచులు అవసరం అవుతాయని, ఇప్పటికే జిల్లాలో మూడు లక్షల తొమ్మిది వేల విత్తన సంచులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 3500 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు జిల్లా రైతులకు కేటాయించగా, ఇప్పటికే 2020 క్వింటాళ్ల విత్తనాలు సరఫరా చేయబడ్డాయని, ఇప్పటివరకు 1438 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశామని, మిగిలిన విత్తనాలనూ పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. విత్తనాల పంపిణీపై రైతులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ నకిలీ విత్తనాల సరఫరాపై నిఘా ఉంచామని, బాధ్యులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఇతర రాష్ట్రాల నుండి జిల్లాకు వచ్చే నకిలీ విత్తనాల సరఫరాను నియంత్రించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, రీజినల్ మేనేజర్ అతుల్ జైన్, జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్, వ్యవసాయ, పోలీసు శాఖల అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.



బీడీ కార్మికుల సంబరాలు



నవతెలంగాణ-సారంగాపూర్

బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న వివిధ కేటగిరీలకు చెందిన కార్మికులకు వేతనాలు పెరగడంతో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని చించోలి క్రాస్ రోడ్‌లోని బీడీ ఫ్యాక్టరీలో మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం విజయోత్సవ సభ ప్యాకింగ్ జిల్లా నాయకులు రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాజన్న, జిల్లా ఉపాధ్యక్షులు రామలక్ష్మణ్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడారు. కార్మికుల వేతనాలు సమిష్టి కృషి ఫలితంగా పెరిగాయన్నారు. వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధినిచ్చే బీడీ పరిశ్రమ రోజురోజుకూ నిర్వీర్యమైపోతోందని, బీడీ కార్మికులకు పనిలేక అతి తక్కువ వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారిని ప్రభుత్వాలే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీడీ పరిశ్రమపై 28 శాతం జీఎస్టీ, పుర్రె గుర్తు పెట్టడంతో పనులు తగ్గి ఉపాధి దొరకక కార్మికులు అర్ధాకలితో బాధపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఉపాధిని చూపాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కార్మికులు జీవన భృతిరాని ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం జీవన భృతి ఆంక్షలు లేకుండా ఇవ్వాలని కోరారు. లేని ఎడలో త్వరలోనే ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. పెరిగిన వేతనాలు రాష్ట్రంలో ఏడు లక్షల మందికి అమలవుతాయని, ఈ అగ్రిమెంటు 2026 వరకు అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కె.లక్ష్మి, గంగామణి, రాజేందర్, రవి, వెంకటి, లక్ష్మణ్, రవి, కమల, కవిత పాల్గొన్నారు.

మోసం చేసిన డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - కాగజ్‌నగర్

పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రి నిర్వహణలో తనను ఆర్థికంగా మోసం చేసిన డాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ నిర్వాహకులు గిద్దమర్రి శ్రీనివాస్ యాదవ్-వనిత దంపతులు కోరారు. గురువారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను తన భార్య కర్ణాటకలో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా ఉద్యోగాలు చేస్తున్నట్లు తెలిపారు. హాస్పిటల్ నిర్వహణ బాధ్యతలను డాక్టర్‌కు అప్పగించి ఆస్పత్రికి సంబంధించిన జీతాలు, మెయింటెనెన్స్ ఖర్చులు డాక్టర్ అకౌంట్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. డాక్టర్, అటెండర్ కుమ్మక్కై తనకు తెలియకుండా వేరే భవనంలోకి హాస్పిటల్‌ను మార్చేందుకు యత్నించారన్నారు. విషయం తెలిసి ఈ నెల 24న అడ్డుకోగా తనపై దాడి చేసి గాయపర్చారన్నారు. దురుద్దేశంతో తనకు అన్యాయం చేసిన డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హెల్త్ కమిషనర్, కలెక్టర్, డిఎంహెచ్‌ఓలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



మంత్రి శ్రీధర్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

జైపూర్ : ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నేలల గ్రామానికి చెందిన డేగ నగేష్, ప్యాగ లక్ష్మణ్ గురువారం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శుక్రవారం | మే 31, 2024 | www.navatelangana.com

రైతులు ఆందోళన చెందొద్దు : ఏఓ వివేక్

నవతెలంగాణ-జైనథ్

పత్తివిత్తనాల కోసం రైతులు ఆందోళన చెందవద్దని ఏఓ వివేక్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం రైతులకు విత్తన ఎంపిక సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తన కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా బయట వ్యక్తుల వద్ద వి త్తనాలు కొనుగోలు చేయరాదని తెలిపారు. బయట వ్యక్తులు ఎవరైనా విత్తనాలు అమ్మినచో అలాంటి వారి సమాచారం వ్యవసాయ, పోలీస్ అధికారులకు



అందించాలని తెలిపారు. జిల్లాకు అవసరమైన పది లక్షలు విత్తన ప్యాకెట్ల గాను ప్రస్తుతం 10 లక్షల 40 వేల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. డీలర్ వద్ద విత్తనాలు కొనుగోలు సమయంలో రశీదు తప్పని సరిగా తీసుకోవాలని అన్నారు. విత్తన ప్యాకెట్ పైన ఉన్న వివరాలు చూసి కొనుగోలు చేసుకోవాలని రైతులకు సూచించారు.

బడి బయట పిల్లలు ఉండొద్దు

నవతెలంగాణ-నార్నూర్

గ్రామాల్లో బడి బయట పిల్లలు ఉండొద్దని ఎంపీడీఓ జవహర్ లాల్, ఎంఈఓ ఆశన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎస్సీఆర్పీ, సీఆర్పి కాంప్లెక్స్ హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరిపి విద్యార్థులకు ప్రవేశం కల్పించాలని కోరారు. ఉచిత యూనిఫాం జతలను పాఠశాలల వారీగా సరైన సమయంలో అందించాలని ఏపీఎం మైస రమేష్‌ను కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సహాయ సహకారంతో పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులను మెరుగు పరిచేందుకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ రాజలింగం, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



నకిలీ విత్తనాల అమ్మకాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి



నవతెలంగాణ-కడెం

నకిలీ విత్తనాల అమ్మకాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రైతులు కొనుగోలు చేసే విత్తనాల పట్ల వ్యవసాయ అధికారులు ఫెర్టిలైజర్ దుకాణాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి, నకిలీ విత్తనాలు విక్రయాలు చేపడుతున్న దుకాణ యజమానులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రైతులకు విత్తనాలు అమ్మే దుకాణాదారులు బిల్లులను తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. నిబంధనలను అతిక్రమించి నకిలీ విత్తనాలు కానీ మందులను కానీ విక్రయాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు దుర్గం లింగన్న పాల్గొన్నారు.

హరితహారానికి మొక్కలు సిద్ధం చేయాలి



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

హరితహారం కార్యక్రమానికి నర్సరీలో ఉన్న మొక్కలను సిద్ధం చేయాలని డీఆర్డీఓ సాయన్న అన్నారు. గురువారం మండలంలోని గిర్నూర్, పిప్రి గ్రామాలలోని నర్సరీలను ఆయన పరిశీలించారు. ఇందులో భాగంగా నర్సరీలో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీరు పోస్తూ వర్షాకాలం నాటడానికి మొక్కలను సిద్ధం చేయాలని నర్సరీ నిర్వాహకులకు సూచించారు. అనంతరం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకుని, ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. వేసవి ఎండలు ఎక్కువగా ఉన్నందున కూలీలు పనిని తొందరగా ముగించుకొని ఇంటికి వెళ్లాలని పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా సంఘాల వద్ద ఉన్న ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్ కుట్టడాన్ని పరిశీలించి, పాఠశాలలు ప్రారంభమయ్యే వరకు త్వరితగతిన విద్యార్థినుల యూనిఫామ్‌లు కుట్టి పాఠశాలకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీఓ శ్రీనివాస్, ఏపీఎం గణేష్ పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



నవతెలంగాణ-నిర్మల్

జిల్లాలో గ్రూప్-1 పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై నోడల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిర్మల్ పట్టణంలో 13 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్లు, అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులను ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు అనుమతిస్తారని, నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లోనికి అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల నుంచి బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ల ద్వారా బయోమెట్రిక్ సంతకాన్ని తీసుకుంటామన్నారు. పరీక్ష కేంద్రాల్లోనికి అభ్యర్థులతో పాటు సిబ్బందికి మొబైల్ ఫోన్స్, చేతి గడియారాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, ఆభరణాలు బూట్లు వంటి వాటికి అనుమతి లేదని తెలిపారు. అభ్యర్థులందరూ హాల్ టికెట్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఒరిజినల్ గుర్తింపు కార్డును వెంట తెచ్చుకోవాలన్నారు. అభ్యర్థులు, సిబ్బంది తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో ఫర్నిచర్, తాగునీరు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలని ఆదేశించారు. ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్ష పత్రాలు ఇతర సామాగ్రిని తరలించే క్రమంలో రూట్ ఆఫీసర్‌లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో పోలీసు శాఖ పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనియా ఘటనలు జరుగకుండా గ్రూప్-1 పరీక్షలను నిర్వహించేలా పోలీస్ శాఖ అన్నీ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, డీఎస్పీ గంగారెడ్డి, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఎంహెచ్ఓ ధనరాజ్, పరీక్షల ప్రాంతీయ సమన్వయకర్త గంగారెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి



నవతెలంగాణ-నిర్మల్

ప్రభుత్వ పాఠశాలల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలు పొందేలా బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బడిబాట, అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి, ఏకరూప దుస్తుల తయారీ వంటి అంశాలపై సంబంధిత శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 3వ తేదీ నుంచి 19వ తేదీ వరకు మూడు విడతల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో బడిఈడు పిల్లల ప్రవేశాల సంఖ్య పెంచాలని సూచించారు. కార్యక్రమ ప్రారంభనా అన్ని గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి, కరపత్రాలు, ఫ్లెక్సీలు, పోస్టర్ల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే కలిగే లాభాలు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సాధించిన ఉత్తమ ఫలితాలను గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. గ్రామీణ స్థాయిలో ఎంఈఓలు, ఎంపీడీఓలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, స్వయం సహాయక బృందాల సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఏకరూప దుస్తులు, డిజిటల్ విద్య, ఉపకార వేతనాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి తెలియజేసి వారిని ప్రభుత్వ బడుల్లో చేరేందుకు ప్రోత్సహించాలన్నారు. బడి ఈడు పిల్లలు, బాల కార్మికులను గుర్తించి ప్రభుత్వ బడుల్లో చేర్పించాలన్నారు. ఇప్పటికే విద్యార్థులకు పంపిణీ చేసేందుకు నోట్ బుక్స్, పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని, ఏకరూప దుస్తుల తయారీ తుది దశకు చేరుకుందని తెలిపారు. పాఠశాలలు పున:ప్రారంభమయ్యే జూన్ 12వ తేదీని స్వాగత దినోత్సవం, అమ్మ ఆదర్శ పాఠశాల దినోత్సవంగా ఘనంగా జరపాలని ఆదేశించారు. విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు, పాఠ్య, నోటు పుస్తకాలు పంపిణీ చేయాలనీ సూచించారు. బడుల్లో చేరిన పిల్లలకు పాఠశాలల్లోనే సామూహిక అక్షరాభ్యాసాలు జరపాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనుల గురించి వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులన్నీ నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పురాతన ఇండ్లు, పాఠశాలల భవనాలు కూల్చివేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలనీ, భారీ వర్షాలు, వరదల వాలని ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే సానిటేషన్, డ్రై డే కార్యక్రమాలు నిరంతరం జరగాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహనా కల్పించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీఈఓ రవీందర్ రెడ్డి, డీఆర్డీఓ విజయలక్ష్మి, జెడ్పీ సీఈవో గోవింద్, జిల్లా పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాస్, ఎంఈఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల ప్రత్యేక అధికారులు, ఇతర అధికార సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-దస్తురాబాద్

గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం మండలంలోని మల్లాపూర్, బుట్టాపూర్, చెన్నూర్, రేవోజీపేట్, గోడిసిర్యాల్ గొండ్ గూడ, గొడిసిర్యాల్, మున్యాల్ గోండుగూడ, మున్యాల తండా, ఎర్రగుంట, దస్తురాబాద్, బుత్కుర్, తదితర గ్రామాల్లో పర్యటించారు. బుట్టపూర్ గ్రామంలో హనుమాన్ ఆలయంలో రామ యజ్ఞంలో పాల్గొని పూజలు చేశారు. వివిధ గ్రామస్తులతో సమావేశమై గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న నీటి, రోడ్డు, కరెంటు, డ్రైనేజీ, డీఆర్‌డీపో భవన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ప్రతిపేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటైన 4 నెలల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం కింద రూ.10 లక్షల భీమా, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.5వందలకే గ్యాస్ లాంటి పథకాలను ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు రూ.2వేల 5వందలు, రూ.4వేల పెన్షన్ అందిస్తామన్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తామన్నారు. వివిధ గ్రామాలలో పలువురిని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దుర్గం మల్లేష్, యూత్ ప్రెసిడెంట్ నరేష్, ఎంపీపీ సింగర్ కిషన్, జెడ్పీటీసీ శారద శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ రమేష్‌రావు, పుల్యా నాయక్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం సరికాదు

- ప్రతి పక్షాలది ఓర్వలేని తనం
- కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్, బీజేపీలు లేని పోని ఆరోపణలు చేస్తున్నాయని కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తి రైతులు ఒకే రకమైన రాశి 659 రకం కోరుకోవడంతోనే విత్తన దుకాణాల వద్ద రద్దీ ఎక్కువైందన్నారు. ఎవరికి ఇబ్బంది కలుగకుండా వారిని క్యూలైన్ లో నిలబెడుతూ పోలీసులు తమ డ్యూటీ తాము చేస్తే లాఠీ ఛార్జి చేశారని విపక్షాలు ఆరోపించడం సరికాదన్నారు. అసలు ఆరోజు లాఠీఛార్జీ జరగలేదన్నారు. కాని కావాలనే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పత్తి రైతుల విత్తన విషయంలో అనవసర రాజకీయలు చేస్తున్నారని మండి పడ్డారు. రైతులపై నిజమైన ప్రేమ ఉంటే బీజేపీ సర్కార్ ఢిల్లీలో నల్లచట్టాల నిరసనలో రైతలను ఎందుకు అక్రమంగా నిర్బంధించిందో రైతుల చేతులకు ఎందుకు బేడీలు వేసిందో తెలపాలన్నారు. ఇక్కడి బీజేపీ ఎమ్మెల్యే ఆ విషయాన్ని మరచి ఇప్పుడు కొత్తగా రైతుల గురించి మాట్లాడుతూ వారిని రెచ్చగొడుతన్నారని ఒక ప్రజా ప్రతినిధిగా ఇది సరైనదేనా అని ప్రశ్నించారు. అటు బీఆర్ఎస్ కూడా గతంలో పోడు రైతుల విషయంలో కేసులు పెట్టిందన్నారు. తమది నిజమైన రైతు ప్రభుత్వమని రైతులు కోరుకునే రకం త్వరలోనే అందరికి అందుబాటులో వచ్చే విధంగా చర్యలు చేపడతామని, ఈ విషయం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి కూడా తీసుకువెళ్లానని అన్నారు. డిమాండ్ రకం ఒక్కటే కాక మార్కెట్‌లో దాదాపు అవసరానికంటే కూడా ఎక్కువ విత్తనాలు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంచారని కాని రైతులందరు ఒకే రకమైన విత్తనం కోరుకునేసరికి ఒక్కొక్కరికి రెండు బ్యాగుల చొప్పున ఇస్తున్నారన్నారు. ప్రజల మద్దతుతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసిందని ఇక్కడ మత్తడివాగు, సోస్‌కాస్, లక్షీపూర్, సాత్నాల ప్రాజెక్టులు కాంగ్రెస్ పార్టీ నిర్మించినవే అన్నారు. బీఆర్ఎస్ హయాంలో మొదలైన కొరట చనాక ప్రాజెక్టు ఎప్పుడో పూర్తి కావాల్సి ఉన్నా ఇంకా పెండింగ్‌లోనే ఉందన్నారు. బీఆర్ఎస్ బీజేపీలు విత్తన రాజకీయం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగ్రో డీలర్లతో ఎమ్మెల్యే పాయల శంకర్ రాత్రి పూట సమావేశం ఏర్పాటు చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. తమది రైతులు కోరుకున్న ప్రభుత్వమని నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు విక్రయిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. అలాంటి చర్యలకు పాల్పడితే పిడియాక్ట్ కేసులు పెట్టి అణిచివేస్తామన్నారు. అనంతరం జిల్లాలో జోరుగా జరుగుతున్న ఇసుక మాఫియాపై ఫైరయ్యారు. ఇసుక కుంభకోణంలో ఎవరున్నా ఉపేక్షించేది లేదన్నారు. అక్రమంగా ఇసుక తరలించే వారి ఆగడాలను అరికడతామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మావల ఎంపీపీ దర్శనాల సంగీత ఏవన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు రంగినేని శాంతన్ రావ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చరణ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండల కేంద్రానికి చెందిన సంగెపు లస్మన్న గురువారం మరణించాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఈటెల శ్రీనివాస్ రూ.5వేల ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నగేష్, రవి, అట్ల శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, సామెల్, సుధీర్ పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల



నవతెలంగాణ-నిర్మల్

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదలను గురువారం జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ మాట్లాడారు. గ్రామీణ ఉపాధిహామీ చట్టం అమలు అనే అంశంపై హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జూన్ 10న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, హాజరవుతున్నారని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, ఎంపీ రాజ్యసభ సభ్యులు అఖిల, భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సహాయ కార్యదర్శి శివదాసన్, హాజరవుతున్నారని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు ఈ సదస్సుకు ముఖ్యవక్తలుగా హాజరుకానున్నారని తెలిపారు. వ్యవసాయ కూలీలు ఉపాధిహామీ కూలీలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాకుర్ తిరుపతి, జిల్లా కమిటీ సభ్యులు చందుల సాయికిరణ్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగేల్లి నర్సయ్యలు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ఆస్పత్రులపై చర్యలు



నవతెలంగాణ-నిర్మల్

నిబంధనలు పాటించని ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -2010 నిబంధనలపై ఆయన జిల్లా స్థాయి రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్‌ను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నిర్వహిస్తున్న ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. తగిన అర్హతలు లేకుండా వైద్యం చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం వైద్యశాఖ తీసుకుంటున్న చర్యలు, వివిధ అంశాలపై చర్చించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీఎంహెచ్ఓ డా. ధనరాజు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. మురళీధర్, డిప్యూటీ వైద్యారోగ్యశాఖ అధికారి డా.రాజేందర్, విస్తరణ, మీడియా అధికారి బారె రవీందర్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-ఇచ్చోడ

కుళ్లిపోయి వాసన పట్టిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గురువారం లభ్యమైన ఘటన మండలంలోని సిరిచేల్మ గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లేష్‌పేట గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మల్లేష్‌పేట గ్రామ శివారంలో భార్యభర్తలు ఇద్దరు కట్టెలు ఎరుతూ ఉండగా ఒక సారి వాసన రావడంతో స్థానికులకు, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించి, గుర్తు తెలియని వ్యక్తి మృతదేహంగా గుర్తించారు. మృతుడు బ్ల్యూ కలర్ షర్ట్, గ్రే కలర్ ప్యాంటు ధరించి ఉన్నట్టు తెలిపారు. వయసు 50 సంవత్సరాల వరకు ఉంటుందన్నారు. కుళ్లి పోయి, వాసనా పట్టడంతో ప్రభుత్వం వైద్యులతో పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది. ఎవరికైనా తెలిస్తే ఇచ్చోడ ఎస్సైకి తెలియజేయాలని కోరారు. ఫోన్ నెంబర్ 8712659944 కు సంప్రదించాలన్నారు.

అన్నదాతలకు ఖరీఫ్ ప్రారంభంలోనే కష్టాలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ పాలనలో ఖరీఫ్ ప్రారంభంలోనే అన్నదాతలు కష్టాలు ఎదుర్కొంటున్నారని, విత్తనాల కొరత రైతులను తీవ్రంగా వేధిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న అన్నారు. హైద్రాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన రైతు సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ధ్వజమెత్తారు. గత పదేండ్ల కాలంలో ఎన్నడూ ఎదురుకాని విత్తనాల కొరత ప్రస్తుతం ఎందుకు వేధిస్తోందని ప్రశ్నించారు. మంత్రులు, ముఖ్యమంత్రి మధ్య కనీస సమన్వయం కరువైందని, రైతు సంక్షేమాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపించారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, విత్తనాలను అందించలేక పోతోందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రైతు రాజుగా మారాడని, ఆరునెలల కాంగ్రెస్ పాలన తిరిగి అన్నదాతలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్‌కు నివాళితో వేడుకలు ప్రారంభించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ వేడుకలు అంబేద్కర్‌కు నివాళులర్పించి ప్రారంభించాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా బాధ్యుడు ధర్మయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 2 వేడుకలు కాంగ్రెస్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఇదే సందర్భంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్‌కు నివాళి అర్పించి వేడుకలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం చిన్న రాష్ట్రాలు సాధించుకున్నామని అటువంటి రాష్ట్రంలో అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించడం అవసరమన్నారు. ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకొని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శనిగారపు మల్లేష్, రాష్ట్ర కార్యదర్శి రాజయ్య పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఆస్తుల పరిశీలన

నవతెలంగాణ-బెజ్జూర్



గ్రామపంచాయతీకి సంబంధించిన ఆస్తులను గురువారం జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్ గురువారం పరిశీలించారు మండలంలోని కృష్ణ పెల్లి గ్రామంలో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలను సందర్శించి నిర్వాహణపై ఆరా తీశారు. పంచాయతీ పరిధిలో గల ఆస్తుల వివరాలను కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. పరిశీలించిన అంశాలను ఉన్నత అధికారులకు అందజేస్తామని ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి తెలిపారు. ఆయన వెంట డీఎల్పీఓ సురేష్ బాబు, ఎంపీఓ రమేష్ రెడ్డి, కార్యదర్శి వెంకట్రావు ఉన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విత్తన డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం నకిలీ పత్తి విత్తనాల పట్టివేతకు సంబంధించి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 3 లక్షల 38 వేల ఎకరాల్లో రైతులు పత్తిని పండిస్తున్నారని తెలిపారు. జిల్లాలో విత్తనాలకి కొరత లేదని, విత్తన డీలర్ల వద్ద ప్రస్తుతం సరిపడా స్టాకు ఉందని, రైతులకు జూన్ 25 వరకు విత్తనాలు డీలర్ల వద్ద లభిస్తాయన్నారు. జిల్లాకు 6 లక్షల 50 వేల ప్యాకెట్లు అవసరం కాగా ప్రస్తుతం 5 లక్షల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. నాసిరకం విత్తనాలు ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు విడిగా విత్తనాలు తీసుకోకుండా కంపెనీ లోగో ఉన్న విత్తనాల ప్యాకెట్లను మాత్రమే కొనుగోలు చేయాలని, రైతులు విత్తనాలు వేసిన తరువాత ఖాళీ బ్యాగులను, రశీదులను భద్రపరుచుకోవాలన్నారు. లైసెన్సు కలిగిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని సూచించారు. అధిక ధరలకు ఎవరైనా విత్తనాలను విక్రయిస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరను మాత్రమే చెల్లించాలన్నారు. డీలర్లు తమ లైసెన్సు, విత్తన వివరాలు, నిల్వలను షాపు ముందు బోర్డుపై ప్రదర్శించాలని ఆదేశించారు. విత్తనాల నిల్వలు, ఏయే కంపెనీ విత్తనాలు అందుబాటులో ఉన్నాయో వాటి ధరల పట్టికను ప్రతిరోజు షాపు ముందు ప్రదర్శించాలన్నారు. మండలాల్లో రెండు డివిజన్లలో పోలీస్, రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులతో కూడిన టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటి వరకు విత్తనాల అక్రమ రవాణాపై జిల్లాలో ఏడు కేసులను నమోదు చేసి, రూ.26 లక్షల 50 వేల విలువ గల 10 క్వింటాళ్ల విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పత్తి విత్తనాల అక్రమ రవాణా, అధిక ధరలు, నాసిరకం విత్తనాలు డీలర్లు విక్రయిస్తే రైతులు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెంబర్ 6304686505కు ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు. అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్ముతూ రెండు మూడు సార్లు పట్టుబడితే పీడీ యాక్టు కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎస్పీ సదయ్య, జిల్లా పౌరసంబంధాల అధికారి సంపత్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ సంచాలకులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా
- పీహెచ్‌సీ వైద్యాధికారికి షోకాజ్ నోటీస్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్యం అందించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా అన్నారు. ఆసిఫాబాద్ మండలం అడ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ఓపీ, మందుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ మహిళలకు అందుతున్న వైద్య సేవలపై ఆరాతీశారు. హాజరు పట్టిక సరిగ్గా నిర్వహించకపోవడం పట్ల వైద్యాధికారికి షోకాజ్ నోటీస్ అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు, రికార్డులు నిర్వహణ అంశాలపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఔషధ గిడ్డంగిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా వడదెబ్బతో వచ్చే రోగులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫ్లూయిడ్స్ నిరంతరం అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులు, సిబ్బందికి ఆదేశించారు. పాముకాటు సంబంధిత వ్యాక్సిన్ మందుల స్టాక్ వివరాలు తెలుసుకున్నారు. రానున్నది వర్షాకాలం కావడంతో పాము కాటు సంఘటనలు జరిగే అవకాశాలున్నందున అవసరమైన చికిత్సను వెంటనే అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఎలాంటి చెత్త పేరుకుపోకుండా చూడాలని, ఎప్పటికప్పుడు సానిటైజేషన్ చేస్తుండాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు వీడ్కోలు

- అంత్యక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి

నవతెలంగాణ-జైనూర్



జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మేస్రం లక్ష్మణ్ అంత్యక్రియాలు అశ్రు నయనాల నడుమ వీడ్కోలు పలికారు. గురువారం సోను పటేల్ గూడలో అంత్యక్రియాలలకు ఎమ్మెల్యే కోవ లక్ష్మీ హాజరయ్యారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, జైనూర్ సీఐ అంజయ్య కుమార్, డీసీసీ అధ్యక్షుడు కోకిరాల విశ్వప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవ్ రావు, టీపీఫ్ జిల్లా అధ్యక్షుడు కనక వెంకటేష్, వివిధ పార్టీల నాయకులు మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు మడవి భీమ్‌రావ్, ప్రధాన కార్యదర్శి మేస్రం రాహుల్ నాతో పాటు వివిధ పార్టీ నాయకులు, మండల ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు. మండల పరిషత్ అధ్యక్షురాలు కుమ్ర తిరుమల విశ్వనాథ్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంతియాజ్‌లాల, ప్రముఖ వ్యాపారస్తులు అబ్దుల్లా సెట్, రమేష్, గోపాల్, మాజీ సర్పంచులు లక్ష్మణ్ పార్థివదేహానికి నివాళులర్పించారు.

హక్కుల సాధన సీఐటీయూతోనే సాధ్యం

- రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సీఐటీయూ ఆవిర్భావం నుండి నేటి వరకు సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై నిరంతరం సీఐటీయూ పోరాటాలు చేస్తుందని, కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు కార్మికులకు పిలుపునిచ్చారు. సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఆర్.త్రివేణి సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగుల భవనంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఆర్.త్రివేణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాములు పాల్గొని మాట్లాడారు. 1970 సంవత్సరంలో ఐక్యత-పోరాటం నినాదంతో యూనియన్ ఏర్పాటు జరిగిందని గుర్తు చేశారు. అనేక పోరాటాలు రూప కల్పనతో కార్మికవర్గం విజయాలు సాధించిందన్నారు. ప్రభుత్వాలు విద్య, వైద్యం ప్రయివేట్ చేయటంతో కార్మికవర్గం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను కార్పొరేట్ శక్తుల కోసం ఆ చట్టాలను నిర్వీర్యం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రయివేట్ చేయటం వల్ల నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, ఫలితంగా రిజర్వేషన్ విధానాన్ని ప్రభుత్వం దెబ్బ తీస్తుందని మండిపడ్డారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని దుయ్యబట్టారు. హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు కోసం కార్మికులు పోరాటాలు చేస్తున్నారని, సంక్షేమ బోర్డు సాధనకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. స్కీమ్ వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలని, చట్టబద్ధ హక్కులు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి నగరం పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి శంకర్, కృష్ణమాచారి, జిల్లా కమిటీ సభ్యులు మోరేశ్వర్, నగేష్, పద్మ, సురేఖ, మోతుబాయి, స్వరూప, సంజీవ్ పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా ఉపాధ్యక్షురాలు ఆర్. త్రివేణి

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

- జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు



కాగజ్‌నగర్ రూరల్ : విత్తనాల దుకాణంలో సీడ్స్ ప్యాకెట్లను పరిశీలిస్తున్న డీఏఓ

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

వానాకాలం సాగు కోసం రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు ఎరువుల దుకాణాల యజమానులకు సూచించారు. కాగజ్‌నగర్ మండల పరిధిలోని పలు ఎరువులు, విత్తన దుకాణాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. పురుగు మందులు, రికార్డులు, విత్తనాల నిల్వలను పరిశీలించారు. కాలం చెల్లిన పురుగుమందులు, నాణ్యతలేని విత్తనాలను రైతులకు విక్రయించొద్దన్నారు. కాలం చెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగు మందులను దుకాణంలో ఉంచుకోవద్దని హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన విత్తనాలు, ఎరువులనే రైతులకు విక్రయించాలని చెప్పారు. రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిల్వ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని డీలర్లను ఆదేశించారు. ఏఓ రామకృష్ణ మాట్లాడుతూ ఎవరైనా నకిలి విత్తనాలు అమ్మిన, అధిక ధరకు విక్రయించిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీలర్లందరూ రైతుకు బిల్లు ఇవ్వాలని, రైతు కోరిన విత్తనాలను మాత్రమే ఇవ్వాలన్నారు. రైతులకు అవసరం లేని విత్తనాలను ఇవ్వొద్దని, బిల్లలు లేకుండా విడిగా విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

బోడెపల్లిలో రైతులకు అవగాహన

రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని, డీలరు నుంచి రశీదును తీసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణాధికారులు యువరాణి, సృజన రైతులకు సూచించారు. మండలంలోని బోడెపల్లిలో ఏఈఓ యువరాణి, అంకుసాపూర్‌లో ఏఈఓ సృజనలు విత్తన కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్సు గల డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే చోట రశీదుపై కంపెనీ పేరు, విత్తన రకం, లాట్ నెంబరు, డీలరు సంతకం తప్పకుండా ఉండేలా చూడాలన్నారు. . లూజు విత్తనాలను కొనుగోలు చేయొద్దని సూచించారు. ఎవరైనా లూజు, నాణ్యతలేని విత్తనాలను విక్రయిస్తుంటే సమాచారం ఇవ్వాలని తెలిపారు.

కౌటాల : విత్తనాల కొనుగోలుపై రైతులకు గురువారం మండల వ్యవసాయ అధికారి పాలకుర్తి రాజేష్ అవగాహన కల్పించారు. మండలంలోని కనికి గ్రామంలో రైతులకు మండల వ్యవసాయ అధికారి పాలకుర్తి రాజేష్, ఏఈఓ దుర్గభవానితో కలిసి రైతులకు విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్ళి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి పంటలకు విత్తనాలే మూలమని మంచి విత్తనాల ఎంపిక చేసుకోవాలని, లూజు విత్తనాలు కొనుగోలు చేయకూడదని సూచించారు. మార్కెట్‌లో ఉన్న హైబ్రిడ్ పత్తి విత్తనాలు ఒకే రకమైన దిగుబడినిస్తాయన్నారు.



కౌటాల : రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ శాఖ అధికారి

బడి బయట పిల్లలు లేకుండా చూడాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

అర్హత గల బడిఈడు పిల్లలు ప్రతి ఒక్కరు పాఠశాలకు వచ్చేలా చూడాలని, బడి బయట పిల్లలు లేకుండా చేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం బడిబాట కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 3 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. బడిబాటను కేవలం ఒక కార్యక్రమంలా అధికారులు భావించవద్దన్నారు. ప్రతి పిల్లోడిని స్కూల్లో చేర్పించడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. బడి బయటి పిల్లలను బడిలోకి తీసుకురావడమే కాకుండా విద్యార్థుల సంఖ్య పెంచడమే బడిబాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేట్‌కు ధీటుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలో మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యతో పాటు 6 నుండి 10వ తరగతి పిల్లలకు నోటు పుస్తకాలు, 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు వర్క్ బుక్స్, యూనిఫాం అందిస్తున్నామన్నారు. ఉదయం పూట బలవర్ధకమైన అల్పాహారం, రాగిజావ, మధ్యాహ్నం సమయంలో భోజనం అందిస్తున్నట్లు వివరించారు. ప్రయివేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పదవ తరగతి తరువాత ఇంటర్, ఇంజనీరింగ్ విద్యను అభ్యసించాలనుకునే వారికి ప్రభుత్వం వెసులుబాట్లను కల్పిస్తుందన్నారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు వివరించాలన్నారు. పాఠశాల ప్రారంభానికి సమయం దగ్గర పడుతోందని ప్రతి పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు సుందరీకరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బడికి పిల్లలు భయంతో కాకుండా ఉత్సాహంగా వచ్చేలా చూడాలన్నారు. జూన్ 12న ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాలలను పండుగ వాతావరణంలో ప్రారంభించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు త్రివేణి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ రామకృష్ణ, మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు, సెర్ప్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్ష విధుల రెమ్యునరేషన్ చెల్లించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల విధులు నిర్వహించిన సిబ్బందికి చెల్లించాల్సిన రెమ్యూనరేషన్ మొత్తం వెంటనే చెల్లించాలని జీజేఎల్ఏ జిల్లా అధ్యక్షుడు నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి ఇంటర్మీడియట్ పరీక్షల విధులు నిర్వహించిన సిబ్బందికి చెల్లించాల్సిన మొత్తాలు రాలేదన్నారు. అలాగే ఇంటర్మీడియట్ పేపర్ వాల్యుయేషన్ మొత్తం కూడా కొంత తగ్గించి ఇవ్వడం జరుగుతుందన్నారు. దీంతో విధులు నిర్వహించే అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ మొత్తాలు జూన్ ఒకటో తేదీలోపు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్పాట్ వాల్యూవేషన్ క్యాంపులో దశలవారీగా ఆందోళన చేయనున్నట్లు తెలిపారు.



కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు నాయిని శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లక్కాకుల సంతోష్, నాయకులు ఆత్మరామ్, రామకృష్ణ పాల్గొన్నారు.

జూన్ 14 తర్వాత అద్దె బస్సు డ్రైవర్ల నిరవధిక సమ్మె

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ ఆర్టీసీలో పనిచేస్తున్న ప్రయివేట్ అద్దె బస్ డ్రైవర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఇతర డిమాండ్లు పరిష్కరించాలని లేనిపక్షంలో జూన్ 14 తర్వాత నిరవధిక సమ్మె చేపడుతామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. గురువారం డిపోలో పనిచేస్తున్న అద్దె బస్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆసిఫాబాద్ డీఎం విశ్వనాద్, ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజుకి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు పెంచడంతో పాటు బోనస్, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. లేనిపక్షంలో జూన్ 14 తరువాత నిరవధిక సమ్మెలోకి వెళ్తామన్నారు. 15 సంవత్సరాల నుంచి హైర్ బస్ డ్రైవర్లుగా పనిచేస్తూ చాలీచాలని వేతనాలు తీసుకుంటూ డిపో అభివృద్ధి చెందడం, లాభాలు రావడంలోనూ అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కానీ వీరికి కార్మిక చట్టాలు అమలు చేయకపోవడంతో వీరంతా శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లకు నెలకు రూ.26,000 ఇవ్వాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, ప్రయివేట్ హైర్ బస్ డ్రైవర్లను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్మికులందరికి 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ప్రతి నెల 5వ తేదీలోపు బ్యాంకు ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. కార్మికులందరికీ బోనస్ లేదా ఇన్సెంటివ్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక కుటుంబ సభ్యులందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రటరీ దివాకర్, ప్రయివేట్ బస్ డ్రైవర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిపో అధ్యక్షుడు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి షఫిక్, కోశాధికారి సాయి కృష్ణ, కార్మికులు ఆత్మకూరి సంతోష్, ఎం. కుమార్, మొండయ్య పాల్గొన్నారు.

కొత్తపల్లిలో తాగు నీటి కష్టాలు

- నీరు లేక ఇబ్బంది పడుతున్న జనం
- సమస్య పరిష్కరించాలని గ్రామస్తుల ఆందోళన



నవతెలంగాణ-జైనూర్

లింగాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో మూడు రోజులుగా నీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. తమ సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు గురువారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మూడు రోజులుగా నీరు సరఫరా కాక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. కనీసం స్నానాలకు, పశువులకు తాగేందుకు నీరు లేక అవస్థలు పడుతున్న పట్టించుకోవడం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి, గ్రామ పంచాయితీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా నీటి సమస్య తీవ్రతరం అయిందన్నారు. సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వేసవిలో తాగు నీరు లేక అవస్థలు పడుతున్నామన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అధికారులు ఇప్పటికైన తమ సమస్యను గురించి పరిష్కరించి నీటి సరఫరా చేయాలనీ గ్రామస్తులు కోరుతున్నారు. కార్యక్రమంలో సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో రాణించాలి

- జిల్లా గిరిజన క్రీడల అధికారి బండ మీనారెడ్డి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వేసవి శిక్షణ శిబిరాల్లో శిక్షణ పొంది ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులు జూన్ 6,7 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలని జిల్లా గిరిజన క్రీడల అధికారి బండ మీనారెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని క్రీడ పాఠశాలలో 15 రోజుల నుండి 8 క్రీడల్లో 60 మంది విద్యార్థుల చొప్పున జరుగుతున్న వేసవి క్రీడా శిబిరాల ముగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజులపాటు శిక్షణ శిబిరంలో ఇచ్చిన శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 6గురు బాలికలు, ముగ్గురు బాలురు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ శిక్షణతో వరంగల్ కేంద్రంగా నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలన్నారు. మిగతా విద్యార్థులు కూడా ప్రతిభ కనబరిచారని, రానున్న రోజుల్లో వారికి మంచి అవకాశాలు రానున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను డిటిడిఓ రమాదేవి, ఏటీడీవోలు క్షేత్రయ్య, పురుషోత్తం, కమర్ హుస్సేన్, ఏసీఎంఓ ఉద్ధవ్ అభినందించారు. ఈ సమావేశంలో మంచిర్యాల క్రీడల అధికారి జీవరత్నం, క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ కృష్ణారావు, హెచ్‌డబ్ల్యూఓలు శ్రీనివాస్, విజయశాంతి, కోచ్‌లు విద్యాసాగర్. అరవింద్, తిరుమల్, పిఈటిలు గుండం లక్ష్మణ్, శ్రీనివాస్, రవీందర్, ఇందిరా బాక్సింగ్ సెక్రెటరీ శేఖర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
శుక్రవారం | మే 31, 2024 | www.navatelangana.com

అధికారులు పరస్పరం సహకరించుకోవాలి

- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ నాయక్

నవతెలంగాణ-జైపూర్



ఎస్టీపీపీ పురోభివృద్ధికి అధికారులు ఒకరికొకరు పరస్పరం సహకరించుకోవాలని సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ నాయక్ అన్నారు. గురువారం జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌ను సందర్శించిన ఆయన ఇటీవల మృతి చెందిన ప్లాంట్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బుర్గడ్డ కిరీటి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆత్మహత్యకు పాల్పడిన కిరీటి సంఘటన దృష్టితో ఎస్టీపీపీ అధికారుల మానసిక ప్రశాంతత, తోటివారితో సత్సంబంధాలు కలిగివుండాలని సూచించారు. ఫలితంగా ఎస్టీపీపీ పురోగతికి దోహదపడిన వారవుతారన్నారు. ఈ క్రమంలో అవసరమైన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని భరోసా ఇచ్చారు.

ప్రభుత్వ భూములను కాపాడండి

నవతెలంగాణ-తాండూర్



బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందు గల రూ.లక్షల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసి సిమెంట్ పలకలతో ప్రహరీ గోడ నిర్మించిన వారిపై చర్య తీసుకోవాలని ఎన్‌సీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ బెల్లంపల్లి ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందు ప్రభుత్వ భూమిని కబ్జా చేశారన్నారు. 2 నెలల క్రితమే విషయాన్ని బెల్లంపల్లి తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. అయిన ఎలాంటి ఫలితం లేదన్నారు. కబ్జాదారులపై చర్యలు తీసుకోని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు.

దోపిడీ లేని సమాజమే సీఐటీయూ లక్ష్యం

- ఎస్సీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్
- ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ వేడుకలు



నస్పూర్‌లో..

నవతెలంగాణ-నస్పూర్

కార్మికులను చైతన్యం చేస్తూ దోపిడీ లేని సమాజం వైపు నడపడమే సీఐటీయూ లక్ష్యమని ఎస్సీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ అన్నారు. గురువారం సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ కార్యాలయం వద్ద డివిజన్ కార్యదర్శి గట్టు మహేందర్ జెండా ఆవిష్కరణ చేసి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సీఐటీయూ జిల్లా మాజీ కార్యదర్శి సంకె రవి పాల్గొని మాట్లాడారు. ఎన్ని ఆటంకాలు, ఎదురు దెబ్బలు వచ్చిన భారత కార్మిక వర్గం కోసం నిజాయితీగా నిలబడి సీఐటీయూ పని చేస్తుందన్నారు. అనేక పోరాటాల ద్వారా కార్మికులు తమ హక్కులను కాపాడుకోవడం జరిగుతుందని, భారతదేశ కార్మిక వర్గాన్ని ఐక్యం చేస్తు 54 సంవత్సరాలుగా దోపిడి పాలకుల విధానాలపై సీఐటీయూ పోరాటం చేస్తుందన్నారు. నేటి పాలకులు కార్మిక హక్కులను కాలరాస్తు ప్రయివేట్ కార్పొరేట్ సంస్థల అధిపతులకు కార్మిక వర్గాన్ని శ్రమను దోచుకోవడానికి చట్టాలు తీసుకు వస్తున్నారని ఆరోపించారు. రాబోయే కాలంలో బలమైన ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో సంపత్, రమేష్, సమ్మయ్య, సన్నీ, నాగరాజు, అంకుస్, రంజిత్, సాయి పాల్గొన్నారు.



జైపూర్‌లో..

నస్పూర్‌లో జెండా ఆవిష్కరణ

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) ఐక్య పోరాటాలకు రథ సారథని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రకాష్ అన్నారు. సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నస్పూర్ మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970 కలకత్తాలో సీఐటీయూ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కార్మికుల సమస్యలపై నికరంగా పోరాటాలు నిర్వహిస్తుదన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ, కార్మిక చట్టాల కుదింపుకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటాలు చేస్తుందన్నారు. భవిష్యత్తులో కార్మిక వర్గం హక్కుల రక్షణకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో ఇంగు రామచందర్, జి మొగిలి, రౌతు శంకర్, సురేందర్, శేఖర్, చంద్రయ్య నాగయ్య పోశం పాల్గొన్నారు.

జన్నారం : సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం మండల కేంద్రంలో కార్మిక సంఘాలు ఘనంగా నిర్వహించాయి. సీఐటీయూ కార్యాలయ ఆవరణలో మధ్యాహ్న భోజన పథకం మండల కార్యదర్శి చేపూరి లక్ష్మి, ఎఫ్‌సీఐ గోదాం హమాలీ సంఘం అధ్యక్షులు కోడిపెల్లి రవి సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల అధ్యక్షుడు కూకటికారు బుచ్చయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 1970లో మే 30న సీఐటీయూ ఆవిర్భవించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మికుల పక్షాన అనేక పోరాటాలు చేయడంలో సీఐటీయూ పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, అంబటి లక్ష్మణ్, అంబటి సువర్ణ, నీరజ, కొడిపల్లి రవి. యాదగిరి రాములు, సోయం రాజేందర్, ఆత్రం నగేష్ పాల్గొన్నారు.

మందమర్రి : ఐక్యత పోరాటాలతోనే కార్మిక సమస్యలు పరిష్కారమవుతాయని సీఐటీయూ బ్రాంచ్ అధ్యక్షులు వెంకటస్వామి అన్నారు. సీఐటీయూ 54వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం కెకె 5 గనిపై పిట్ సెక్రటరీ సంకే వెంకటేష్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ భారత దేశంలో ఉన్న కార్మికులు, కార్మిక సంఘాలను ఐక్యం చేసి యాజమాన్యంపై ఐక్య పోరాటాలను చేయించడమే లక్ష్యంగా 54 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ఇదే క్రమంలో కార్మిక వర్గాన్ని చైతన్యవంతం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్మిక సంఘాల మధ్య వైరుధ్యాలను తొలగించి కార్మిక సంఘాలను ఏకతాటిపైకి తీసుకురావడానికి సీఐటీయూ కృషి చేస్తుందని, భవిష్యత్తులోనూ ఇలాగే చేస్తూ ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్మిక సంఘాలు కార్మికుల శ్రేయస్సు కోసం కాకుండా ప్రభుత్వాలకు మద్దతుగా పనిచేయడం సరికాదని, అలాంటి కార్మిక సంఘాల వల్ల కార్మిక వర్గానికి నష్టం జరుగుతున్నదన్నారు. కార్యక్రమంలో జోరుక వెంకటేష్, దొంద నవీన్, ఆదర్శ్ శ్రీనివాస్, శివకుమార్, చైతన్య రెడ్డి, రాంబాబు, కార్మికులు పాల్గొన్నారు.

జైపూర్ : కర్షక, కార్మికుల హక్కులు కాపాడటంలో సీఐటీయూ ముందుందని ఏరియా అధ్యక్షులు గుల్ల బాలాజీ, కార్యదర్శి అంబాల శ్రీనివాస్ అన్నారు.



జన్నారంలో..

శ్రీరాంపూర్ ఏరియా పరిధి ఇందారం-1ఏ గని ఆవరణలో కార్మికులతో కలిసి గురువారం సీఐటీయూ అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1970 సంవత్సరంలో మే 30న కార్మికులందరిని ఐక్య పోరాటాల్లోకి తీసుకురావడం కోసం సీఐటీయూ ఆవిర్భవించిందన్నారు. ప్రతి రంగంలో కార్మికులు, కార్మిక సంఘాలను కలుపుకుని ఐక్య ఉద్యమాలను బలోపేతం చేసి ప్రభుత్వాలు, యాజమాన్యాలపై ఒత్తిడి పెంచి కార్మిక, కర్షక హక్కులను కాపాడటం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఒరవడిని కొనసాగిస్తూ కార్మికుల పక్షపాతిగా ప్రభుత్వాలపై పోరాటం చేస్తూ హక్కులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇందారం-1ఏ గని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెల్సుకుని గని మేనేజర్ దృష్టికి తీసుకుపోగా సమస్యల పరిష్కారానికి మేనేజర్ హామీ ఇచ్చారు.

ఐకే-1ఏ గని పిట్ కమిటి ఎన్నిక

శ్రీరాంపూర్ సీఐటీయూ కార్యాలయంలో ఇందారం-1ఏ గని పిట్ కమిటీని ఎన్నుకున్నట్లు ఏరియా అధ్యక్షులు గుల్ల బాలాజీ తెలిపారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి హాజరు కాగా ఐకే-1ఏ గని పిట్ కార్యదర్శిగా సిరికొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా నవీన్, ఆర్గనైజర్‌గా ఖాదీర్ బాషా, రిలే బాధ్యులుగా సంతోష్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సోషల్ మీడియా బాధ్యులు, సలహాదారులు, కమిటీ సభ్యులుగా ఈ సమావేశంలో ఎన్నుకున్నట్లు తెలిపారు.



మందమర్రిలో..

ఆశాలకు టీఏ, డీఏలు ఇవ్వాలి

- సీఐటీయూ మండల అధ్యక్షుడు బుచ్చయ్య



నవతెలంగాణ-జన్నారం

ఇటీవల జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఆశా కార్యకర్తలకు టీఏ, డీఏలు ఇవ్వాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు బుచ్చయ్య అన్నారు. ఇదే విషయమై గురువారం ఆశ కార్యకర్తలతో కలిసి తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ ఉన్నత అధికారులకు నివేదించి త్వరలోనే టీఏ, డీఏ వచ్చే చూస్తానని భరోసా ఇచ్చినట్లు మండల అధ్యక్షుడు బుచ్చయ్య తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ వాలంటరీ అండ్ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ఆశ యూనియన్(సీఐటీయూ) నాయకురాళ్లు నీరజ, కార్యదర్శి అంబటి సువర్ణ, సీఐటీయూ మండల కార్యదర్శి, అంబటి లక్ష్మణ్, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-తాండూర్

మండల కేంద్రంలో గురువారం సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకురాలు సత్యవతి సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ 1970లో కలకత్తాలో జరిగిన మహాసభల్లో సీఐటీయూ ఆవిర్భవించి 54 సంవత్సరాలు పూర్తి చేసుకుందున్నారు. అనుబంధ కార్మిక సంఘాలు వారం రోజుల నుండి ఆవిర్భావ దినోత్సవ సెమినర్లు, సదస్సులు ఏర్పాటు చేసి సీఐటీయూ విశిష్టతను కార్మికులకు తెలియజేశారన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం సీఐటీయూ అనునిత్యం పోరాడుతుందన్నారు. పోరాటాల ఫలితంగా అంగన్‌వాడీ, ఆశా, ఉపాధి కూలీలు రెవెన్యూ సహాయకులు, ఐకెపి సిబ్బందికి న్యాయం జరిగిందని గుర్తు చేశారు. కార్మికులు కర్షకుల హక్కులు, సామాజిక న్యాయం కోసం సీఐటీయూ పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో లీలారాణి, ఉమారాణి, సత్యమ్మ దుర్గం నాన్నయ్య, వేల్పుల శంకర్, బొల్లం రాజేశం, మొగిలి పాల్గొన్నారు.

విద్యార్థుల ఏకరూప దుస్తులు సిద్ధం

- మండల విద్యాధికారి కాసుల రవీందర్



నవతెలంగాణ-లక్షెట్టిపేట

బడులు ప్రారంభంలోగా విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించేందుకు సిద్ధం చేశామని మండల విద్యాధికారి కాసుల రవీందర్ తెలిపారు. ఐకేపీ కోఆర్డినేటర్, వీఓ గ్రూపుల ద్వారా 1104 మంది విద్యార్థులకు యూనిఫామ్ కుట్టు పూర్తి అయింది. కాగా గురువారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఆయన యూనిఫామ్‌లను గ్రామీణ ప్రాంతాల పాఠశాలకు అందజేశారు. మిగిలిన పాఠశాలలకు చెందిన విద్యార్థుల యూనిఫామ్‌లను బాధ్యులు తీసుకెళ్లాలని ఎంఈఓ సూచించారు. ప్రభుత్వం కూడా నాణ్యతతో కూడిన డ్రెస్సులను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ విజయ్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు హెలెన్దారతి, ఐకేపీ ఏపీఎం లక్ష్మీ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వరి రైతులు అరిగోసపడుతుండ్రు

- పెద్దపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్



నవతెలంగాణ-జైపూర్

రాత్రింబవళ్లు కష్టపడి పండించిన పంటలను అమ్ముకోవడానికి రైతులు అరిగోసపడుతున్నారని బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. చెన్నూర్ నియోజకవర్గం బీజేపీ నాయకులతో కలిసి గురువారం కోటపల్లి మండలం పిన్నారంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. వరి ధాన్యం అమ్ముకోవడం కోసం రైతులు నెల రోజుల నుండి కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు పడుతున్నారని, కొనుగోలు చేసినా ఐదు నుండి పది కిలోల కోత విధిస్తుండటం బాధాకరమన్నారు. ఎన్నికలకు ముందు వరి ధాన్యం పండించిన రైతులకు రూ. 500 బోనస్ ప్రకటించిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి సన్న రకం ధాన్యం పండించిన వారికే బోనస్ ఇస్తామనడం బాధాకరమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అడిగి తెలుసుకుంటున్న తమ పట్ల స్థానిక ఎమ్మెల్యే అనుచరులు ఫేక్ వీడియోలతో అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. అసత్య ప్రచారాలను సహించేది లేదని హెచ్చరించిన ఆయన పిన్నారం రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల జిల్లా కలెక్టర్‌కు ఫోన్‌లో మాట్లాడటంతో పాటు మిల్లుల్లో కోతలను నియంత్రించాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎలక్షన్ కన్వీనర్ వెంకటేష్ గౌడ్, రాష్ట్ర నేతకాని సంఘం అధ్యక్షులు ఏస్కూరి రాయమల్లు, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ దుర్గం ఎల్లయ్య కోటపల్లి ఎంపీపీ మంత్రి సురేఖ, మండల నాయకుడు మంత్రి రామయ్య జైపూర్ మండల అధ్యక్షులు దూట రాజకుమార్ పాల్గొన్నారు.

చిగురించిన చిరుద్యోగి చిన్న ఆలోచన

- వన్యప్రాణుల దాహార్తి తీర్చడమే లక్ష్యం



వన్యప్రాణుల దాహార్తి తీర్చడం కోసం తీసిన నీటి గుంత

నవతెలంగాణ-జైపూర్

అటవీ అభివృద్ధి సంస్థ చిరు ఉద్యోగి (వాచర్) మదిలో మెదిలిన చిన్న ఆలోచన వన్యప్రాణులు దాహార్తి తీర్చుకోవడానికి అవకాశం ఏర్పడింది. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో వన్యప్రాణుల దాహార్తి తీర్చడం లక్ష్యంగా పెట్టుకున్న అటవీ అభివృద్ధి సంస్థ ఉద్యోగి శంకర్ ఆశయానికి అధికారులు సహకారం అందించారు. గ్రామానికి చెందిన కొంత మంది గ్రామీణ ఉపాధి హామీ కూలీలతో కలిసి అడవి మార్గంలో నీటి కుంటను ఏర్పాటు చేశారు. జైపూర్ మండలం ముదిగుంట శివారు రక్షిత అటవీ ప్రాంతంలో అటవీ అభివృద్ధి సంస్థ పెంచుతున్న నీలగిరి ప్లాంటేషన్ వాచర్‌గా పని చేస్తున్న శంకర్ వన్యప్రాణుల దాహార్తి తీర్చాలని సంకల్పించాడు. ఈ విషయమై సంబంధిత అటవీ అభివృద్ధి సంస్థ ప్లాంటేషన్ మేనేజర్ సురేష్ కుమార్ ద్వార ఎంపీడీఓ సత్యనారాయణ గౌడ్ సహకారంతో గురువారం ప్లాంటేషన్ మధ్యలో నీటి కుంటను ఏర్పాటు చేశాడు. మండుతున్న ఎండల్లో ఎక్కడ నీటి చుక్క జాడకన్పించని అడవి మార్గంలో వన్యప్రాణుల గొంతు తడపాలని అనుకున్న ఆయన సమీపంలో ఉన్న వాగులో నీటి కుంటను ఏర్పాటు చేశారు. నీటి కుంట ఏర్పాటుకు శంకర్‌కు సహాయంగా ఎంపీడీఓ సత్యనారాయణ గౌడ్, ఉపాధి హామీ కూలీలను సమకూర్చడంతో ఎండిపోయిన వాగులో నీటి జాడను గుర్తించి గుంత తవ్వడంతో వన్యప్రాణులు దాహార్తి తీర్చుకోవడానికి అవకాశం ఏర్పడింది. చుక్క నీరు కన్పించని అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల దాహార్తి తీర్చడం కోసం చేసిన ప్రయత్నం ఫలించింది. మండుతున్న ఎండల్లో ఇంట్లో ఉన్న వారే గొంతు తడుపుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో నీటి జాడలేని అడవిమార్గంలో దాహార్తి తీర్చడం కోసం శంకర్ చేసిన కృషి ఫలించినందుకు ప్లాంటేషన్ మేనేజర్ సురేష్ కుమార్, ఎంపీడీఓ సత్యనారాయణ అభినందించారు.



చెరువులో నుంచి మట్టి తీస్తున్న ఉపాధి కూలీలు

ఏకరూప దుస్తులు నాణ్యతగా ఉండాలి



ఏకరూప దుస్తులను అందజేస్తున్న డీఈఓ, డీఆర్డీఓ

నవతెలంగాణ-తాండూర్

విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులు నాణ్యతగా ఉండేలా చూడాలని డీఈఓ ఎస్.యాదయ్య అన్నారు. గురువారం మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, ఏకరూప దుస్తుల కుట్టు పనులను డీఆర్డీఓ కిషన్‌తో కలిసి పరిశీలించారు. మాదారం గ్రామంలోని కుట్టు కేంద్రంలో పనులను పరిశీలించి విద్యార్థులకు ఏకరూప దుస్తులను జూన్ 2లోపు అందజేయాలని సూచించారు. అదేవిధంగా కిష్టంపేట గ్రామపంచాయతీ పరిధిలోని రాజ్యలక్ష్మి కుట్టు కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కేంద్రంలో పూర్తైన 20 పాఠశాలల దుస్తులను వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. అనంతరం మండలంలోని ఎంపీపీఎస్ మాదారం టౌన్షిప్, ఎంపీయూపీఎస్ చౌటపల్లి, కేజీబీవీ తాండూర్ పాఠశాలల్లో పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంఈఓ ప్రభాకర్, ఏపీఎం పోమా నాయక్ పాల్గొన్నారు.

విత్తనాల కొనుగోళ్లపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-జన్నారం

రైతులు విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. గురువారం మండలంలోని కామన్‌పల్లి గ్రామంలో ఏఈఓ అక్రమ్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ అక్రమ్ రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. రసీదు, విత్తన బ్యాగ్‌నీ పంట చివరి వరకు భద్రపరుచుకోవలని సూచించారు. లూజు సంచులలో విత్తనాలు అమ్మితే తీసుకోవద్దన్నారు. ఎలాంటి సమాచారం ఉన్న వ్యవసాయ శాఖ అధికారులకు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు మునిగెలా బుచ్చన్న, అచ్చె వెంకటి, తేజావత్ భరత్, భాస్కర్, సురేందర్, గంగ రాజన్న పాల్గొన్నారు.



బెల్లంపల్లి ప్రభుత్వాస్పత్రిలో మహిళ మృతి

నవతెలంగాణ-తాండూర్



బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో పట్టణంలోని రడగంబాల బస్తీకి చెందిన మంతెన భాగ్యలక్ష్మి (48) మృతి చెందింది. వాంతులు, విరేచనాలు కావడంతో బుధవారం ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చింది. వైద్యులు చికిత్సలు అందించిన పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన చికిత్స కోసం మంచిర్యాలకు రెఫర్ చేశారు. భాగ్యలక్ష్మి మృతి చెందిన తర్వాతనే రెఫర్ చేశారని బంధువులు ఆరోపిస్తున్నారు. మంచిర్యాలకు తీసుకెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో చనిపోయినట్లు గుర్తించి మళ్లీ హాస్పిటల్‌కి వచ్చి రాత్రంతా ఆందోళన చేశారు. వైద్యులు మాత్రం తమ వల్ల ఎలాంటి పొరపాటు జరగలేదని అంటున్నారు. మృతురాలి బంధువులు మాత్రం వైద్యులు ఇచ్చిన ఇంజక్షన్ వికటించే మృతి చెందినట్లు ఆరోపిస్తున్నారు.

వడదెబ్బతో యువకుడు మృతి



నవతెలంగాణ-కాసిపేట

వడదెబ్బతో కాసిపేటకు చెందిన సూర్యకిరణ్(35) మృతి చెందాడు. రెండు రోజుల కిందట వడదెబ్బకు గురైన సూర్యకిరణ్ బుధవారం రాత్రి తీవ్రమైన వాంతులు చేసుకోవడంతో కుటుంబీకులు ఆస్పత్రికి తరలిస్తుండగా ఆటోలోనే ఫిడ్స్ రావడంతో అక్కడికక్కడే మరణించినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

రైతులకు జీలుగ విత్తనాలు పంపిణీ



నవతెలంగాణ-కాసిపేట

సబ్సిడీపై జీలుగ విత్తనాలను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారిణి దేవులపల్లి వందన తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ధర్మారావు పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులకు జీలుగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి దేవులపల్లి వందన మాట్లాడుతూ 30 కిలోల సంచి ధర రూ. 2790 ఉండగా సబ్సిడిపై రూ.1116కే అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఓ రమ్య ఫ్యాక్స్ సీఈఓ రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ టీం తనిఖీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ఆదిలాబాద్ మండలంలోని తంతోలి, అంకోలి సీడ్స్ డీలర్స్, ఫర్టిలైజర్ షాపులను టాస్క్‌ఫోర్స్ టీం తహసీల్దార్ దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రశీదుతో పాటు రైతుకు సంబంధించిన విత్తనాలను అందుబాటులో ఉంచాలని డీలర్స్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అశ్రఫ్, ఎస్సై ముజాహిద్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

సారంగాపూర్ : మండలంలోని మలక్ చించొలి గ్రామ కాంగ్రెస్ బూత్ కమిటీ అధ్యక్షుడు పడాల నర్సయ్య తండ్రి పడాల పోశెట్టి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి, జిల్లా జడ్పీటీసీల ఫోరమ్ అధ్యక్షులు రాజేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్, నాయకులు ఉట్ల రాజేశ్వర్, అడెల్లి మాజీ సర్పంచ్ సుచరిత రాజేశ్వర్‌రావు, కాంగ్రెస్ నిర్మల్ మండలం అధ్యక్షులు ఎంబరి గంగాధర్, నాయకులు సురేందర్ ఉన్నారు.



అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వచ్చే జూన్ 9న నిర్వహించనున్న తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి సంబంధిత అధికారులతో గురువారం సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. గ్రూప్ 1 పరీక్ష ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఉదయం 9 గంటలలోపే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. బయోమెట్రిక్ హాజరు మొదలవుతుందని తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. తగిన నిఘా వ్యవస్థను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు అమర్చాలని సూచించారు. సెల్‌ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించవద్దని ఆదేశించారు. జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు 18 కేంద్రాలతో పాటు ఒక రీజనల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 6 వేల 729 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. ఇందుకు సంబంధించి రూట్ ఆఫీసర్లు 5 గురు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, అబ్జర్వర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, తదితర సిబ్బందిని నియమించినట్టు వెల్లడించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా బస్ సౌకర్యం కల్పించాలని, ఆ రోజు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. వైద్య సిబ్బంది మెడికల్ కిట్‌తో అందుబాటులో ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అరగంట ముందే గేట్లు మూసివేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష ప్రారంభానికి ముందుగానే అభ్యర్థులకు ఓఎంఆర్ షీట్లను ఇస్తారన్నారు. బుక్‌లెట్‌లను 10.30కు బెల్ మోగిన తర్వాతే తెరవాల్సి ఉంటుందని తెలిపారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, మహిళా పోలీస్ సిబ్బందిని నియమించి, అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

కస్టమ్ మిల్లింగ్ రైస్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-నిర్మల్

కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీఎంఆర్ సరఫరాపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మిల్లరు నిర్దేశించిన గడువులోగా సిఎంఆర్ సరఫరా పూర్తి చేయాలని ఆదేశించారు. సీఎంఆర్ సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిల్లుల వారీగా ధాన్యం నిల్వ సామర్థ్యం, నిర్దేశిన సీఎంఆర్ లక్ష్యం, పూర్తిచేసిన సరఫరా, నిల్వ ఉన్న ధాన్యం, రోజు వారిగా తరలిస్తున్న ధాన్యపు లారీల వివరాలను మిల్లర్ల వారీగా సమీక్షించారు. రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికారులు క్షేత్ర స్థాయిలో మిల్లులను తనిఖీ చేసి సీఎంఆర్ ప్రక్రియ తీరు, మిల్లులో ధాన్యం నిల్వలు తదితర అంశాలను పరిశీలించి రోజూవారి నివేదికలను అందజేయాలని సూచించారు. నిబంధనలు పాటించని మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్ ఓ భుజంగ్‌రావు, డీఎస్‌వో నందిత, తహసీల్దార్లు, అధికారులు, మిల్లర్లు పాల్గొన్నారు.

గ్రూప్-1 స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్-1 ప్రిలిమ్స్, గ్రూప్స్ ఫౌండేషన్ కోర్స్ విద్యార్థులు 97 మందికి స్టడీ మెటీరియల్‌ను గురువారం జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కే.రాజాలింగు, స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ అందజేశారు. 60 శాతం అటెండెన్స్ ఉన్న విద్యార్థులకు వీటిని అందజేశారు. జిల్లా బీసీ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ అభ్యర్థులు అందరు కూడా పట్టుదల, క్రమశిక్షణ ఒక మంచి ప్రణాళికతో కష్టపడి పరీక్షలలో విజయం సాధించాలని అన్నారు. తల్లిదండ్రులకు, స్టడీ సర్కిల్‌కు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. అదేవిధంగా అభ్యర్థులందరూ నమూనా పరీక్షలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై..

సీఐటీయూ రాజీలేని పోరాటం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కార్మిక వ్యతిరేక విధానాలపై సీఐటీయూ రాజీలేని పోరాటం చేస్తోందని, కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తోందని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్ అన్నారు. గురువారం పట్టణంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సంఘం 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ పతాకాన్ని సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు, కార్మికులకు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ మాట్లాడుతూ 1970వ సంవత్సరంలో మే 30న బెంగాల్ రాష్ట్ర రాజధాని కలకత్తా మహానగరంలో కార్మిక పోరాటాల సారథి, ఐక్య పోరాటాల వారధి సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఏర్పడిందని అన్నారు. ఐక్యత పోరాటం అనే నినాదంతో ఏర్పడిన సీఐటీయూ నాటి నుంచి నేటి వరకు భారతదేశ కార్మికవర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపైన, కార్మిక హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. ఈ నేపథ్యంలోనే 54 వసంతాలు పూర్తి చేసుకుని 55వ వసంతంలోకి అడుగుపెడుతోందని తెలిపారు. భారతదేశ కార్మిక ఉద్యమంలో సీఐటీయూ పాత్ర ఎనలేనిదని అన్నారు. కార్మిక పోరాటాలే కాకుండా రైతన్నల పోరాటాలకు, ప్రజా పోరాటాలకు బాసటగా నిలుస్తూ ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు. సామాజిక ఉద్యమాలకు సంఘీభావాన్ని తెలియజేస్తూ దేశభక్తి కర్తవ్యాన్ని నిర్వర్తిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిర్మల్ : ఘనంగా సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం జిల్లా కేంద్రంలోని తమ కార్యాలయంలో నిర్వహించారు. జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాడే సంఘం సీఐటీయూ అని అన్నారు. 1970లో కలకత్తాలో జరిగిన మహాసభలో సీఐటీయూ ఆవిర్భవించిందని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి లలిత, మున్సిపల్ కార్మికులు, నాయకులు శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.



వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-నిర్మల్

రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాలు, వరదల వల్ల ఎదురయ్యే సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వర్షాకాల నేపథ్యంలో భారీ వర్షాలు, వరదలతో లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో రోడ్లపై వర్షపు నీరు నిల్వకుండా, డ్రైనేజీలలో చెత్త, పూడికలు వంటి వాటిని తీసివేయాలని సూచించారు. నాళాలపై ఆక్రమణలను తొలగించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నది పరివాహక లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. అలాగే పురాతన భవనాలను కూల్చివేయాలని తెలిపారు. మురుగు నీటి కాలువలు, రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో దోమలు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలని సూచించారు. నదులు, వాగులలో నీటి ప్రవాహం అధికంగా ఉండే ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, విపత్తు నిర్వహణ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి పర్యవేక్షించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య శాఖ అధికారులు జాగ్రత్త వహించాలన్నారు. తాగు నీటిని కచ్చితంగా క్లోరినేషన్ చేయాలని, అధికారులు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు వర్షాకాలం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఎస్పీ జానకి షర్మిల, డీఎస్పీ గంగారెడ్డి, నిర్మల్, ముధోల్ ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డిఎంహెచ్ఓ ధనరాజ్ పాల్గొన్నారు.



జల్సాలకు అలవాటు పడి దోపిడీలు

nవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



జల్సాలకు అలవాటు పడి దోపిడీ, దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి కారు, ఆటో, ఒక సెల్‌ఫోన్, నాలుగు వేల నగదను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువారం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ గౌస్‌ఆలం డీఎస్పీ జీవన్‌రెడ్డితో కలిసి వివరాలు వెల్లడించారు. నిందితులపై ఇదివరకు 20 కేసులు ఉన్నాయి. పట్టణంలోని వడ్డెర కాలనీకి చెందిన మీర్జా ముషారప్ బేగ్, షేక్ బిలాల్, గజ్జే అక్షయ్, మెస్రం దత్తుతో కలిసి దొంగతనాలు, దోపిడీలకు పాల్పడుతున్నారు. ఇటీవల ఈ నలుగురు సినీఫక్కీలో ఒక అమాయకుని వద్ద డబ్బులు ఉన్నాయని గ్రహించి ఎలాగైనా దోచుకోవాలని పథకం రచించారు. నడిరోడ్డుపై తమ డబ్బులు దొంగిలించావంటూ చిత్రీకరించి, బాధితున్ని బలవంతంగా ఆటోలో కూర్చోబెట్టి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తున్నామంటూ నటించారు. చుట్టుపక్కల ప్రజలు అనుమానం రాకుండా ముందస్తు జాగ్రత్త పడ్డారు. బాధితుడు రాకపోయే సరికి బలవంతంగా కొట్టి, పిడిగుద్దులు కురిపించి అతని వద్దనున్న పదివేలను బలవంతంగా లాక్కొని వెళ్లిపోయారు. అనంతరం బాధితుడు ఫిర్యాదు చేయగా పోలీసుల దర్యాప్తులో ఆ నలుగురిని సీసీటీవీ ఫుటేజి ఆధారంగా గుర్తించారు. అదేవిధంగా ఈనెల 13వ తేదీన ఇదే తరహాలో రైల్వే స్టేషన్ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిపై ఒక కారులో వచ్చి అతని నోరునొక్కి బలవంతంగా కారులో ఎక్కించుకొని సెల్‌ఫోన్, డబ్బును కాజేశారు. బాధితున్ని మహారాష్ట్రకు తీసుకెళ్లగా మార్గమధ్యలో ఉండం గ్రామశివారులో బాధితుడు చీకట్లో తప్పించుకున్నాడు. ఇదిలా ఉండగా నిందితుల్లో ఇద్దరైన బేగ్, షేక్ బిలాల్ గతంలోనూ మైనర్ బాలుడిని కిడ్నాప్ చేసి, కాళ్ల చేతులు కట్టేసి వడ్డాడి ప్రాజెక్టులో పడేశారు. ఆపై అతని బైక్‌ను అమ్మేసి జల్సాల కోసం డబ్బులు తీసుకున్నారు. వీరిపై దాదాపు 20 కేసులు ఉన్నాయి. ఎంతో చాకచక్యంగా వ్యవహరించి వీరిని పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎవరైన సెల్‌ఫోన్లు, బంగారం వంటివి విక్రయించడానికి వస్తే ఎలాంటి ఆధారాలు లేకుండా కొనుగోలు చేయొద్దని, లేదంటే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నకిలీ విత్తనాలు పట్టివేత



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నిషేధిత బిటి-3 నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్న సంఘటన ఆసిఫాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పట్టణ సీఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం..జిల్లాలో అమాయక రైతులకు నిషేధిత బిటి-3 నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని బూరుగుడ బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా బ్యాగుతో తిరుగుతున్న వ్యక్తిని ఎస్ఐ ప్రవీణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారితో కలిసి తనిఖీ చేశారు. అతని వద్ద 50కిలోల నిషేధిత విత్తనాలు లభించాయి. నిందితుడు పర్వతాల ప్రశాంత్ చింతలమానేపల్లి మండలం గూడెం గ్రామానికి చెందిన వాడు. నకిలీ విత్తనాలను లక్షెట్టిపేట మండలంలోని కొత్తూరు గ్రామం సొల్లు పెద్దయ్య దగ్గర కొనుగోలు చేశాడు. అలాగే నిందితుని ఇంటి వద్ద ఉన్న నాలుగున్నర క్వింటాలు విత్తనాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న విత్తనాల విలువ రూ.12.50లక్షలు ఉంటుంది. నిందితుని వద్ద నుండి మొబైల్ ఫోన్ కూడా స్వాధీనం చేసుకున్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన విద్యార్థినికి సన్మానం



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని సోమగూడెం గ్రామానికి చెందిన గుజ్జుల సిరి కుందన ఇంటర్ బైపీసీలో అత్యధిక మార్కులతో రాష్ట్ర స్థాయిలో మూడో స్థానం సాధించింది. గురువారం సోమగూడెం పాతబస్తీ బలగం గ్రూపు తరుపున విద్యార్థినీ సన్మానించి అభినందనలు తెలిపారు. కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించే గుజ్జుల రాజేందర్ రజిత దంపతుల కూతురు సిరికుందన రాష్ట్రంలో మూడో స్థానం సాధించినందుకు గాను శాలువాలతో సత్కరించి జ్ఞాపకలు అందించారు. కార్యక్రమంలో బలగం గ్రూప్ సభ్యులు, ఎంపీటీసీ కొండబత్తుల రామచందర్, కూకట్ల దేవేందర్, ఉప్పులేటి శ్రీనివాస్, చొప్పదండి తిరుపతి, రమేష్, శ్రీనివాస్, రాయమల్లు, వెంకటేష్ పాల్గొన్నారు.

నేడు గురుకుల ప్రవేశాలకు చివరి తేదీ

నవతెలంగాణ-సిర్పూర్(టి)

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ పరిధిలో నాన్ సీఈఓ విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డీసీఓ పోలోజు బాలరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో మిగిలిన ఖాళీలను భర్తీ చేయడానికి శుక్రవారం చివరి తేదీ అని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి పాస్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT:: KARIMNAGAR
ARB No. 25 of 2023

Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
G.Narsaiah & Others ...Opponents

NOTICE

To
O-5 AVAGANI RAVI KUMAR, S/o. NARSAIAH, H.No.20-44, RK-6-Huts Area, Srirampur, Dist: Mancherial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **24-06-2024** for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT:: KARIMNAGAR
ARB No. 213 of 2023

Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
S.Suresh & Others ...Opponents

NOTICE

To
O-3 REPAKA SATHISH KUMAR, S/o. SHANKARAIAH, Qr.No.D-594, Navabharath Colony, Ramakrishnapur, Dist: Mancherial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **24-06-2024** for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT:: KARIMNAGAR
ARB No. 297 of 2022

Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
Sayyad Azemuddin & Others ...Opponents

NOTICE

To
O-5 KORANDLA THIRUPATHI, S/O.MALLAIAH, Qr.No.45/E, Pranahitha Colony, Mandamarri, Dist: Mancherial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **24-06-2024** for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT:: KARIMNAGAR
ARB No. 27 of 2023

Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
S.Ranjith & Others ...Opponents

NOTICE

To
O-2 MANDALA SAMPATH KUMAR, S/o. YELISHA BABU, Qr.No.GD-368, Ganga Colony, Ramakrishnapur, Dist: Mancherial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **24-06-2024** for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT:: KARIMNAGAR
ARB No. 24 of 2023

Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
G.Ravi & Others ...Opponents

NOTICE

To
O-5 GADDAM KUMARASWAMY, S/o.RAMULU, Qr.No.1923, Nagarjuna Colony, CCC, Naspur, Dist: Mancherial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **24-06-2024,** for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT:: KARIMNAGAR
ARB No. 84 of 2023

Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
M.Raviteja & Others ...Opponents

NOTICE

To
O-2 BUCHI SAMMAIAH, S/O. VEERAIAH, Qr.No.D-276, 1st Zone, Mandamarri, Dist: Mancherial.
O-4 MOHAMMAD AKBAR, S/O. YOUSUF, H.No.48-140, Deepak Nagar, Mandamarri, Dist: Mancherial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **24-06-2024** for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT:: KARIMNAGAR
ARB No. 81 of 2023

Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
K.Anirudra & Others ...Opponents

NOTICE

To
O-2 BOLLAJIWAR LENIN, S/O. GUNAVANTH RAO, H.No.3-2-260, Bhagyanagar, Adilabad.
0-3 BASHETTIWAR SANTHOSH, S/O.SUDERSHAN, H.No.7-1-19/13 /1, Dwarakanagar, Adilabad.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **24-06-2024** for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR